

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

అధికారంపోతుందని తెలిసి వైసీపీ రౌడీమూకలకు నిద్రపట్టడం లేదు. అర్ధరాత్రి సమయంలో పల్నాడు జిల్లా, క్రోసూరులో టీడీపీ కార్యాలయానికి నిప్పు పెట్టారు. క్రోసూరు ప్రజాగళం సభకు వచ్చిన జన స్పందన చూసి ఓర్వలేకపోయారు. రౌడీయిజం, విధ్వంసం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వైసీపీ వాళ్ళ నైజం. ప్రజలంతా ఏకమై రాజకీయాల నుంచి వైసీపీ రౌడీలను తరిమి కొట్టాలి. - నారా చంద్రబాబునాయుడు

**చంద్రబాబుకు అధికార యోగం**

- వెల్లడించిన పంచాంగకర్త



3

# రాష్ట్రానికి మంచిరోజులొస్తున్నాయి



## ఉగాది వేడుకల్లో చంద్రబాబు ఉద్ఘాటన

- కొత్త ఏడాదిలో ప్రజలకు సాధికారత రావాలి.. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలి
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా త్వరలో కూటమి మేనిఫెస్టో
- నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకూ నీళ్లు...
- వైసీపీ ప్రభుత్వం కనీసం తాగునీళ్లూ ఇవ్వలేకపోతోంది

2 లో

## వాలంటీర్లకు నెలకు రూ.10 వేలు

గౌరవ వేతనం రెట్టింపు చేస్తామని ఉగాది రోజున తీపి కబురు చెప్పిన చంద్రన్న

### నేడు తణుకు, నిడదవోలులో చంద్రబాబు ప్రజాగళం సభలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు రెండు రోజుల విరామం అనంతరం తిరిగి ప్రజాగళం సభల్లో పాల్గొనున్నారు. బుధవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తణుకు, నిడదవోలు పట్టణాల్లో జరిగే సభల్లో చంద్రబాబు పాల్గొంటారు. బుధవారం మధ్యాహ్నం 1.55కి హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి తణుకు చేరుకుంటారు. సాయంత్రం 4 గంటల నుండి 5.30 వరకు తణుకు పట్టణంలోని నరేంద్ర సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం రోడ్డు మార్గంలో నిడదవోలు చేరుకుంటారు. రాత్రి 7 గంటల నుండి 8.30 వరకు నిడదవోలు గణేష్ చౌక్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని రాత్రికి పట్టణంలోని తిరుమల సాయి కళ్యాణ మండపంలో బసచేస్తారు.

## ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో బాగుపడింది జగన్ ఒక్కడే



పార్టీకి విరాళాలందించేందుకు వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న చంద్రబాబు

- 1500 బస్సులు.. రూ.15 కోట్ల ఖర్చు... ఇదీ జగన్ సభల తీరు
- ఇంత డబ్బు ఎక్కడినుంచి వచ్చింది?
- 42 ఏళ్ల టీడీపీ ఏనాడూ ఆస్తులు పోగేసుకోలేదు... ప్యాలెస్‌లు, బంగ్లాలు కట్టుకోలేదు
- రాష్ట్రం కోసం పోరాడుతున్న టీడీపీకి విరాళాలిచ్చి సాయం చేయండి
- tdpforandhra.com వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు
- తన వంతుగా రూ.99,999లు ఆన్‌లైన్ ద్వారా విరాళం

4

## ఫైళ్ల దగ్ధంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- వర్ల రామయ్య డిమాండ్

- వివరాలు 6 పేజీలో..

## ఎల్లప్పుడూ ముస్లింలకు అండగానే టీడీపీ

- ముస్లిం సంఘాల నాయకుల సమావేశంలో చంద్రబాబు స్పష్టీకరణ
- టీడీపీకి మద్దతు ప్రకటించిన ముస్లిం సంఘాలు



- వివరాలు 4 పేజీలో..

## గతంలో గెలిపించాం.. ఈ సారి జగన్‌రెడ్డిని ఓటుతో సమాధి చేస్తాం

చంద్రబాబును కలిసి మద్దతు తెలిపిన మాలసంఘాల నాయకులు

- వివరాలు 5 పేజీలో..

## టీడీపీలో చేరిన బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సుధాకర్, వైసీపీ కార్పొరేటర్లు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు

5

# రాష్ట్రానికి మంచిరోజులొస్తున్నాయి



## ఉగాది వేడుకల్లో చంద్రబాబు ఉద్ఘాటన

- కొత్త ఏడాదిలో ప్రజలకు సాధికారత రావాలి.. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలి
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా త్వరలో కూటమి మేనిఫెస్టో
- నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకూ నీళ్లు...
- వైసీపీ ప్రభుత్వం కనీసం తాగునీళ్లూ ఇవ్వలేకపోతోంది

అమరావతి (చైతన్యరథం): ఈ కొత్త ఏడాదిలో రాష్ట్ర ప్రజలకు సాధికారత రావాలని... తద్వారా రాష్ట్ర పున ర్నిర్మాణం జరగాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఒక ఆశయంతో, ఉత్సాహం తో చేసే ప్రతి పనీ నెరవేరాలని, ప్రతి ఒక్కరి కృషికి ఫలితం రావాలన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఉగాది వేడుకల్లో చంద్ర బాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు వారందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రజలకు సంక్షేమం తో పాటు అభివృద్ధి, శాంతి భద్రతలు ఉండాలన్నారు. సంపాదించడం ఎంత ముఖ్యమో దాన్ని మంచికోసం ఖర్చు చేయడం అంతే అవసరం. వైశ్యులు వ్యాపారం చేస్తారు.. వ్యాపారంలో వచ్చిన ఆదాయంలో కొంత సంక్షేమానికి ఉపయోగిస్తారు. అదే అలవాటు తెలుగు జాతి మొత్తానికి రావాలి. సంపాదనలో తెలుగువారికి మించిన వారు ఎక్కడా లేరు. సంపాదనతో పాటు సేవా భావం కూడా అవసరం. అలాంటప్పుడే రాజ కీయాల్లో ఉన్నత పదవుల్లో ఉంటారని చంద్రబాబు అన్నారు.

### ప్రజలకు ఐదేళ్లుగా కారం, చేదు మాత్రమే మిగిలాయి

ఉగాది అనగానే మనకు ఉగాది పచ్చడి గుర్తొస్తుం ది. షడ్రుచులతో దీన్ని తయారు చేస్తారు. తీపి, వగరు, చేదు, పులుపు, ఉప్పు, కారం రుచులతో పచ్చడి చేస్తారు. మన జీవితంలో కష్టాలుంటాయి. ఇబ్బందులుం టాయి. వీటన్నింటికీ ముందుగా సిద్ధమవ్వడానికే తెలుగు ఏడాది తొలిరోజున ఉగాది పచ్చడితో ప్రారంభిస్తారు. ఐదేళ్లుగా ప్రజల కు కారం, చేదు మాత్రమే మిగి లాయి. నిద్ర లేస్తే భయం... రోజు ఎలా గడుస్తుందో చెప్పలేం. ఇంటికి భద్రంగా తిరిగి వస్తారన్న గ్యారెంటీ లేదు. మన ఆస్తులు మనకు ఉంటాయో లేదో తెలీదు. మెడపై కత్తిపెట్టి ఇస్తావా... చస్తా వా అని బెదిరించేవారు. చరిత్రలో బకాసురుడి పోరు పడలేక నాడు ఊరికొకరు బండెడు అన్నం పంపించేవారు... నేడు రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి. ఎక్కడ చూసినా ప్రజల్లో అశాంతి, అభద్రత నెలకొన్నాయి. జగన్‌ను ప్రజలు దించేయ బోతున్నారు. మంచిరోజులు రాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు.

### మరింత పేదలుగా మారిన ప్రజలు

రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు తగ్గిపోయి... పేదలు మరింత పేదలుగా మారారు. జగన్ రూ.10లు ఇచ్చి రూ.100 లాగుతున్నాడు. ఆర్థిక పరిస్థితి ఇంకా దిగజారింది. పేదలు అప్పులపాలయ్యారు. ప్రభుత్వం ఇచ్చే సాయం ఎంతో అవసరం... అయితే విధానాలు సరిగా లేకపోతే అది ఉపయోగపడదు. ఈ ఉగాదితో ప్రజలకు మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయి. 2014లో రాష్ట్ర విభజన జరిగింది... హైదరాబాద్ తెలంగాణకు వెళ్లింది. పింఛన్లయినా ఇవ్వగలమా అన్న సందిగ్ధంలో ఉన్నాం. అమరావతిని అభివృద్ధి చేసి హైదరాబాద్ కంటే మిన్నగా చేయాలని రూపకల్పన చేశాం. పోలవరం నిర్మాణం కూడా వేగవంతం చేశాం. రాష్ట్రానికి రూ.16లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం.... 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. అభివృద్ధి చేయడమే కాదు.. సంపద సృష్టించి ప్రజలకు చేరవేయాలి. ప్రజలకు వంద సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. సంక్షేమాన్ని తీసుకొచ్చి ఆదుకుంది టీడీపీనే అని చంద్రబాబు చెప్పారు.

### తాగునీరు ఇవ్వలేని సీఎం 3 రాజధానులు కడతాడా?

కరువు నివారణకు ఏపీలో అవకాశం ఉంది. నదుల అనుసంధానంతో పాటు డ్రిప్ ఇరిగేషన్ అందిస్తే ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు. రాష్ట్రంలో భూగర్భ జలాలు ఇంకిపోయాయి... జలాశయాల్లో నీళ్లు లేవు. కర్నూలు జిల్లాలో వారానికి ఒకసారి నీళ్లు వస్తాయి...ప్రమాదకర పరిస్థితులు వచ్చాయి. ప్రజలకు తాగునీరు ఇవ్వలేని ముఖ్యమంత్రి 3 రాజధానులు కడతాడా.? ఐదేళ్లలో మంచి రోజులు కాదు... నరకం ఏంటో ప్రజలు చూశారు. తాగడానికి నీళ్లు లేవు...భూగర్భ జలాలు లేవు. భూగర్భ జలాలు పెంచడానికి ఇంకుడు గుంతలు మనం తవ్వించాం. ప్రకృతిని పెంచడానికి కృషి చేశాం. పట్టిసీమ ద్వారా నీళ్లు ఆదా చేశాం. ఆ నీటిని శ్రీశైలం నుండి హంద్రీనీవా ద్వారా రాయలసీమకు అందించాం. అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ప్రజలపై మోయలేనతంగా పన్నుల భారం మోపింది. గంజాయి, డ్రగ్స్‌తో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తోంది. ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడుతోంది. హింసా రాజకీయాలు, ఎర్రచందనం, ఇసుక మాఫియా దెబ్బకు రాష్ట్రం అల్లాడిపోతోంది. ఈ రోజు నుండి 34 రోజుల్లో తెలుగుజాతికి పూర్వవైభవం రావాలి. రాజకీయం లేకుండా పంచాంగం లేదు. పంచాంగం స్ఫూర్తిని ఇస్తుంది... ఆ స్ఫూర్తిని అమలు చేసేది...విశ్లేషించి మంచిని ముందుకు తీసుకెళ్లే శక్తి రాజకీయాల్లో ఉందని చంద్రబాబు అన్నారు.

### 2047 నాటికి ప్రపంచంలో అగ్రగామిగా భారత్

జగన్ వచ్చాక రూ.14లక్షల కోట్ల అప్పులు చేశారు. రూ.1.5 లక్షల కోట్ల మేర కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బకాయి ఉంది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని టీడీపీ, జనసే, బీజేపీ జట్టుకట్టాయి. ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రానికి కేంద్ర సహకారం అవసరం. పార్టీ ఆవిర్భావం తర్వాత 22 ఏళ్లు అధికారంలో ఉన్నాం...ఎలాంటి వివక్ష లేకుండా పాలించాం.

ప్రపంచం నాలెడ్జ్ ఎకానమీతో ముందుకు వెళ్తోంది. 2047 నాటికి దేశం ప్రపంచంలోనే నెంబర్ 1 అవుతుంది. ప్రస్తుతం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో దేశం 5వ స్థానంలో ఉంది. 2030 నాటికి 3వ స్థానానికి చేరుతుంది.. 2047 నాటికి మొదటి స్థానానికి వెళ్తుంది. ప్రపంచంలో నెంబర్-1 స్థాయిలో తెలుగు జాతి ఉండాలి. తలసరి ఆదాయంలో నెంబర్-1గా ఉన్నారు...ఆరోగ్యంలో ఉంటారు. పేదరి కం లేని సమాజం రావాలి...ఇది ఎన్టీఆర్ ఆశయం.. పేదరికం లేని సమాజాన్ని నేను తప్పకుండా చూస్తాను. ఇవన్నీ చేయాలంటే కేంద్ర సహకారం అవసరం...వచ్చేది కూటమి ప్రభుత్వమే. సమాజంలో సైకో పార్టీకి స్థానం లేకుండా చేయాలని చంద్రబాబు ఉద్ఘాటించారు.

### బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా త్వరలో కూటమి మేనిఫెస్టో

కూటమి ప్రకటించిన సూపర్-6 పథకాల ప్రచారం ఇంటింటికీ వెళ్తే ప్రత్యర్థులకు డిపాజిట్లు రావు. ప్రభు త్వం అంటే సంపద సృష్టించాలి...అభివృద్ధి చేయాలి. త్వరలోనే ఎన్నికల మేనిఫెస్టో తీసుకొస్తాం. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో ప్రకటిస్తాం. వృద్ధులు, వితంతువులకు పింఛన్ విధానాన్ని దివంగత ఎన్టీఆర్ తెచ్చారు. 2014లో రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2,000 వేలు చేసింది టీడీపీ. సీఎం జగన్ నోరు తెరిస్తే అబద్ధాలే. కూటమి అధికారంలోకి రాగానే పింఛన్‌ను రూ.4 వేలకు పెంచి 1వ తేదీన ఇళ్లవద్దకే తెచ్చి ఇస్తాం. ఒక నెలలో తీసుకోకపోతే తరువాతి నెలలో అందిస్తాం. వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇస్తాం. వాలంటీర్ల జీవితాలతో సీఎం ఆడుకుంటున్నారు. వాలంటీర్లందరూ తమ పార్టీ వాళ్లే ఉన్నారని జగన్ అన్నారు. వాలంటీర్లతో జగన్ లబ్ధిపొందాలని చూశాడు. పింఛన్లు ప్రభుత్వ ఉద్యోగులతో ఇప్పించాలని ఈసీ నిర్ణయం తీసుకుంటే...జగన్ శవ రాజకీయాలు చేశాడు. నిధులు విడుదల చేయకుండా మండుటెండల్లో వృద్ధులను సచివాలయాల చుట్టూ తిప్పటంతో కొందరు చనిపోయారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## వాలంటీర్లకు నెలకు రూ.10 వేలు

### గౌరవ వేతనం రెట్టింపు చేస్తామని ఉగాది రోజున చంద్రన్న తీపి కబురు

అమరావతి (చైతన్యరథం): వాలంటీర్లకు టీడీపీ అధినేత చంద్రబాబు ఉగాది రోజున తీపి కబురు చెప్పారు. వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని పునరుద్ఘాటించారు. వారికి ఇప్పుడిస్తున్న నెలకు రూ.5 వేల గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెంచుతామని ప్రకటించారు. వాలంటీర్లు వైసీపీకి అనుకూలంగా వ్యవహరించకుండా ప్రజలకు సేవ చేస్తే అండగా ఉంటామని చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఉగాది వేడుకల్లో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వాలంటీర్లను రాజీ నామా చేయాలని వైసీపీ నాయకులు అడుగుతున్నారు. కానీ చాలా మంది చేయలేదు. జగన్‌రెడ్డి నిన్నటి దాకా వాలంటర్లు రాజీనామాలు అడిగాడు. ఇప్పుడు వాలంటీరు వ్యవస్థే లేదన్నట్లుగా మాట్లాడుతున్నాడు. అధికారంలోకి వచ్చాక మొదటి



సంతకం వాలంటీర్ వ్యవస్థ మళ్లీ తెచ్చేందుకు పెడతా అంటున్నాడు...మరి ప్రస్తుతం ఆ వ్యవస్థ లేనట్లే కదా.? వాలంటీర్లను జగన్ మోసం చేస్తున్నాడు. దగా...అవకాశ వాద రాజకీయం చేస్తున్నాడు. పూటకో మాట మాట్లాడుతున్నాడు. వాలంటీర్లు రాజీనామా చేయకుండా పార్టీకి సేవ చేయాలని చెప్తున్నాడు..కేసుల్లో ఇరుక్కుంటే మంచి చదువులు చదువుకున్న వారి పరిస్థితి ఏంటి? కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్‌లో ఉద్యోగాలొస్తాయా? కూటమి తరపున వాలంటీర్లకు ఉగాది సందర్భంగా తీపి కబురు చెప్తున్నా...వాలంటీర్ ఉద్యోగాలు తొలగించం...కొనసాగిస్తాం. రూ.5 వేలు కాదు...రూ.10 వేలు పారితోషికం ఇస్తాం. మీలో సమర్థత, శక్తి ఉన్నాయి..మీ ఇంట్లో మీరు కూర్చుని వర్క్ ఫ్రం హోం చేసుకోవచ్చు. నిరుద్యోగ భృతి కూడా అందిస్తాం. స్కిల్ డెవలెప్మెంట్ ద్వారా భవిష్యత్తును నిర్మిస్తాం. తప్పుడు పనులు చేసి జైలుకుపోయి జీవితాలు పాడు చేసుకుంటారా... రాష్ట్రాభివృద్ధిలో భాగమవుతారో వాలంటీర్లు తేల్చుకోవాలి. జగన్ మళ్లీ వచ్చేది లేదు..సచ్చేది లేదు. నమ్మి మోసపోవద్దు. పింఛన్లు నేనిస్తున్నా అంటున్నాడు....నువ్వు ఇవ్వడం ఏంటి... పింఛను ఎవరిచ్చారు... నువ్విచ్చావా.? నీ భారతి సిమెంట్ నిధుల నుండి ఇచ్చావా..? ప్రజలు కట్టిన పన్నుల నుండి పింఛన్ ఇస్తున్నారు. అప్పులు చేయడం కాదు...సంపద సృష్టించి అప్పుల భారం లేకుండా సంక్షేమాన్ని ఇస్తాం. మంచికి మీరంతా సహకరించి దుర్మార్గులను దూరంగా పెట్టాలని రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

చైతన్యరథం










# చంద్రబాబుకు అధికార యోగం

## - వెల్లడించిన పంచాంగకర్త

అమరావతి (చైతన్యరథం): బ్రహ్మశ్రీ మాచిరాజు వేణుగోపాల్ పంచాగ శ్రవణం నిర్వహించారు. అద్వితీయమైన అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ పయనిస్తుందన్నారు. కర్కాటక రాశికి చెందిన చంద్రబాబు నాయుడి ప్రతిష్ఠ రానున్న కాలంలో మరింత పెరుగుతుందన్నారు. జాతకరీత్యా ప్రజల సొంతింటి కల నెరవేర్చే శక్తి చంద్రబాబుకు ఉందన్నారు. అమరావతి నూతన రాజధానిగా చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని మాచిరాజు వేణుగోపాల్ తన పంచాగ శ్రవణంలో చెప్పారు. తెలుగుదేశం పార్టీ కూటమి 128 అసెంబ్లీ, 24 పార్లమెంట్ స్థానాల్లో గెలుపొందుతుందన్నారు. చంద్రబాబుకు ఈ ఏడాది కలిసి వస్తుంది. చంద్రబాబుకు అధికార యోగం ఉంది. త్రిమూర్తులు కలయికతో ఏపీకి మేలు జరుగుతుంది. బ్రహ్మ - మోదీ, విష్ణువు - పవన్, ఈశ్వరుడు - చంద్రబాబు. చంద్రబాబు అమరావతి నిర్మాణం చేపడతారు. టీడీపీది వృశ్చిక రాశి. ఈ ఏడాది వృశ్చిక రాశి వారు అనుకున్నది సాధిస్తారని మాచిరాజు వేణుగోపాల్ అన్నారు.







# ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో బాగుపడింది జగన్ ఒక్కడే



- 1500 బస్సులు.. రూ.15 కోట్ల ఖర్చు... ఇదీ జగన్ సభల తీరు
- ఇంత డబ్బు ఎక్కడినుంచి వచ్చింది?
- 42 ఏళ్ల టీడీపీ ఏనాడూ ఆస్తులు పోగేసుకోలేదు... ప్యాలెస్‌లు, బంగ్లాలు కట్టుకోలేదు
- రాష్ట్రం కోసం పోరాడుతున్న టీడీపీకి విరాళాలిచ్చి సాయం చేయండి
- tdpforandhra.com వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు
- తన వంతుగా రూ.99,999లు ఆన్‌లైన్ ద్వారా విరాళం

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో బాగుపడింది జగన్మోహన్‌రెడ్డి ఒక్కడేనని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. ఒక్కో రోజుకు 1500బస్సులు.. రూ.15కోట్ల ఖర్చుతో జగన్ సభలు జరుగుతున్నాయని ఇంత డబ్బు ఎక్కడి నుండి వచ్చిందని ప్రశ్నించారు. జగన్ ఏమైనా వ్యవసాయం చేశారా... వ్యాపారం చేశారా అని నిలదీశారు. బస్సు యాత్ర సాగేటప్పుడు ఐప్యాక్ టీంను పెట్టుకుని పెయిడ్ ఆర్టిస్టులతో మానవీయ కోణంలో డ్రామాలు ఆడిస్తున్నారన్నారు.

పార్టీకి విరాళలందించేందుకు గాను tdpforandhra.com వెబ్‌సైట్‌ను మంగళవారం ఆవిష్కరించారు. విరాళాల కోసం ప్రజలకు విజ్ఞప్తి చేసిన చంద్రబాబు... తన వంతుగా రూ.99,999లు ఆన్‌లైన్ ద్వారా చెల్లించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రాన్ని జగన్ రివర్స్‌గేర్‌లో నడిపిస్తున్నారన్నారు. టీడీపీ ఘనచరిత్ర కలిగిన పార్టీ అని, 42 ఏళ్ల అనుభవం ఉందన్నారు. రాజకీయాల్లోకి ధనవంతులు, భూస్వాములు కాకుండా.. విద్యావంతులు రావాలి.. నీతివంతులతో సామాజిక న్యాయం కోసం టీడీపీ ముందుకు వెళ్లిందన్నారు. చదువుకున్న వారిని ఎమ్మెల్యే, ఎంపీలుగా చేశాం. విలువలతో రాజకీయాలు చేశాం. ఇప్పటికీ కొన్ని జిల్లాల్లో మా పార్టీకి కార్యాలయాలు లేవు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం కాకుండా కార్యాలయాలు కట్టుకునేందుకు ఉపయోగించుకోవాలని ఏనాడూ ఆలోచించలేదు. టీడీపీ ఏనాడూ భూములు తీసుకుని ప్యాలెస్‌లు కట్టుకోలేదు. ప్రజలు అంటే మా నేతలు భయపడి పనిచేశారు. తెలుగుజాతిలో టీడీపీ ఒక భాగం. తెలుగుదేశం రాకముందు... తర్వాత అన్న పరిస్థితి ఉంది. ఒకప్పుడు తెలుగుజాతికి ఉనికి లేదు... మదరాసీలు అనేవాళ్లు... తెలుగువాళ్లకు గుర్తింపు తెచ్చి,ఆత్మగౌరవాన్ని చాటిచెప్పి, ఆత్మవిశ్వాసం నింపిన పార్టీ టీడీపీ. పార్టీకి 2 ఏళ్లకు ఒకసారి సభ్యత్వం ద్వారా వచ్చిన డబ్బులను కార్యకర్తల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నాం. వైసీపీలాగా అక్రమ సొమ్ము తీసుకోవడం లేదు. రూ.160 కోట్ల మేర ఆన్‌లైన్ జూదగాళ్ల దగ్గర విరాళాల రూపంలో డబ్బులు తీసుకున్న వైసీపీ విలువల గురించి మాట్లాడుతోంది. ఆన్‌లైన్ జూదాన్ని అధికారికంగా ఒప్పుకున్నారు. అలాంటి నీచమైన పనులు చేయడం దుర్మార్గం. మేము తెలుగు ప్రజలపైనే ఆధారపడుతున్నాం. అందరూ ముందుకు వచ్చి తోచిన విధంగా పార్టీకి సాయం అందించాలి. టీడీపీ అభిమానులు, మద్దతుదారులు విరాళాలు ఇవ్వాలని కోరారు. కాగా, విరాళాలు ఇచ్చిన వారికి రసీదు కూడా అందిస్తారు. అమెరికా లాంటి దేశాల్లో రాజకీయ విరాళాలకు చట్టపరమైన అనుమతులు ఉన్నాయి. ఎన్ఆర్ఐలు కూడా విరాళాలు చెల్లించేందుకు అవకాశం ఉందని చంద్రబాబు తెలిపారు.

### రంగులకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యా ప్రమాణాలకు ఇవ్వలేదు

జగన్ పాలనలో రాష్ట్రంలో నష్టపోని వ్యక్తి లేరు. ఐదు కోట్ల మందిలో జగన్ ఒక్కడే బాగుపడ్డారు. రాష్ట్రాన్ని రివర్స్ గేర్‌లో నడిపిస్తున్నారు. నా జీవితంలో ఎప్పుడూ చూడని ఫ్రస్టేషన్ ప్రజల్లో ఉంది. నేను ఎక్కడికి వెళ్లినా మహిళలు, చిన్నారులతో సహా వస్తున్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయి. ఇంగ్లీష్‌ను నేర్చుకోవచ్చు... కానీ నాలెడ్జ్‌ను నేర్చుకోలేం. ప్రాథమిక విద్యనంతా మాతృభాషలో చదువుకుని తర్వాత ప్రొఫెషనల్ కోర్సుల్లో ఇంగ్లీష్ నేర్చుకుంటారు. జగన్ పాలనలో అంతా రివర్స్‌లో జరుగుతోంది. పాఠశాలలకు రంగులు కొట్టేదానికి ఇచ్చే ప్రాధాన్యత విద్యాప్రమాణాలకు ఇవ్వడం లేదు. నేడు ప్రపంచ వ్యాప్తంగా పెద్దస్థానాల్లో ఉండే తెలుగు వాళ్లు కూడా ప్రభుత్వ స్కూళ్లు, ఎయిడెడ్ స్కూళ్లలో చదువుకున్నవారే. కానీ ఇప్పుడు అంతటి ప్రమాణాలు స్కూళ్లలో లేవు. స్కూళ్లు అందుబాటులో ఉంటేనే చదవగలుగుతారు. రూ.2000, రూ.500, రూ.200 నోట్లు కూడా రద్దు చేయాలని గతంలో చెప్పాను. దీని వల్ల ఎన్నికల్లో పంపకాలు ఆగిపోతాయి. పంపకాలు ఆగిపోతే అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం వస్తుంది... ఇది కూడా పేదరికం లేని దేశంగా మారడానికి అవకాశం కల్పిస్తుంది. పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్ షిప్ ద్వారా రోడ్లు, టెలికాం రంగం అభివృద్ధి చెందింది. పీ4 పథకం ద్వారా ప్రజలను పేదరికం నుండి పైకి తీసు కురావచ్చు. ప్రతి ఇంటిపై కూటమి జెండాను కట్టాలి. స్వచ్ఛందంగా ప్రజలు వచ్చి మా పోరాటంలో కలిసి సహకరించాలి. తణుకు నిడదవోలు, పి.గన్నవరం, అమలాపురంలో పవన్‌తో కలిసి ప్రచారంలో పాల్గొంటామని చంద్రబాబు చెప్పారు.

### ఫేక్ లెటర్లతో వైసీపీ ఫేక్ ప్రచారం

రాష్ట్ర ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలబడాలి. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే ధ్యేయంతో 3 పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకు వచ్చాయి. రాష్ట్రాన్ని కాపాడుకోవడంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలి. కేంద్ర,రాష్ట్ర బీజేపీ నేతలతోనూ సమన్వయం చేసుకుని ముందుకు వెళతాం. వైసీపీ ఓడిపోతుందన్న భయంతోనే హెరిటేజ్ పత్రాలను సీఐడీ తగలబెట్టింది. రియల్ సినిమా రాబోతోంది... వాస్తవం అర్థమై ఇవన్నీ చేస్తున్నారు. ఆన్ లైన్ ద్వారా నా పేరుతో ఫేక్ లెటర్లు విడుదల చేస్తున్నారు. సూపర్-6 పథకాలు రద్దు చేశా మని సోషల్ మీడియాలో తిప్పారు. ఇవన్నీ 420, పేటీఎం బ్యాచ్ పనులు. ఇంకా ఎన్నో కుట్రలు, కుతంత్రాలు, ఫోన్ ట్యాపింగ్‌లు జరిగాయి. నిత్యం అందరి ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు.

ప్రతి రోజూ తాడేపల్లి ప్యాలెస్‌లోకి కంటెయినర్లు వెళ్తున్నాయి. బయటి ప్రాంతాల నుండి సాయంత్రం సమయాల్లో వేరే మార్గంలో వస్తాయి. అక్రమ సొమ్మును లెక్కబెట్టడానికి మిషన్లు కూడా ఉన్నాయంటున్నారు. ఆ సొమ్మును ఇప్పుడు బయటకు తెచ్చి పంచుతున్నారు. టెక్నాలజీని చేతుల్లో పెట్టుకుని భూమి రికార్డులు కూడా తారుమారు చేస్తారు. గనుల రాయల్టీ వసూళ్ల బాధ్యతను ప్రైవేట్ వ్యక్తులకు జిల్లాల వారిగా అప్పగించారు. ప్రజల్ని తప్పు దోవ పట్టించి కొన్ని మీడియా సంస్థలు వ్యాపారం చేస్తు న్నాయని చంద్రబాబు విమర్శించారు.


తెలుగుదేశం పార్టీ
Telugu Desham Party (TDP)
tdpforandhra.com

Receipt Number – TDPYY02622 Date: 09/04/2024

తెలుగుజాతి పునర్నిర్మాణంలో భాగమైనందుకు కృతజ్ఞతలు.
అమూల్యమైన సాయాన్ని అందించిన వారు
శ్రీ / శ్రీమతి : Nara Chandra Babu Naidu
వాస్తవ్యులు : Andhra Pradesh
డొనేషన్ మొత్తం : ₹99,999
కారణం : మరోసారి తెలుగుజాతిని ప్రపంచంలో [illegible] లక్ష్యం కోసం !

Nara Chandra Babu Naidu
President
Telugu Desam Party

---

# ఎల్లప్పుడూ ముస్లింలకు అండగానే టీడీపీ

## ముస్లిం సంఘాల నాయకుల సమావేశంలో చంద్రబాబు స్పష్టీకరణ

- టీడీపీకి మద్దతు ప్రకటించిన ముస్లిం సంఘాలు
- వైసీపీని ఓడిస్తామని తేల్చిచెప్పిన నేతలు

అమరావతి (చైతన్యరథం): తప్పుడు ప్రచారాలతో ముస్లిం మైనారిటీల్లో టీడీపీ పట్ల ద్వేషం సృష్టించేలా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో జరిగిన సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నప్పటికీ టీడీపీ హయాంలో 2014-19 మధ్య కాలంలో మైనార్టీల కోసం బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో నిధుల్లో భారీగా కోతపెట్టారన్నారు. గతంలో అమలు చేసిన పథకాలను రద్దు చేసి ముస్లింలను వంచించాడు. రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, దుల్హన్ పథకం, మసీదుల మరమ్మతులకు నిధులివ్వడం లాంటి పథకాలు రద్దు చేశాడు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడానికి కారణం జగన్‌రెడ్డి అరాచకమే. మిస్బా అనే పదో తరగతి చదివే బాలికను వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేసిందీ జగన్ రెడ్డి ముఠానే. ఇలా చెప్పుకుంటూ పోతే గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ముస్లిం మైనార్టీలకు రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను కాపాడింది తెలుగుదేశం పార్టీయే. గతంలో అధికారంలో ఉన్నపుడు ముస్లింలకు అన్ని రంగాల్లో అండగా నిలిచి, న్యాయం చేసింది తెలుగుదేశమే. ఇప్పుడు జగన్ రెడ్డి పాలనలో నష్టపోయిన ముస్లింలకు న్యాయం చేసేది కూడా నేనే. మతపరమైన అంశాల్లో ముస్లింలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూసుకునేది తెలుగుదేశం పార్టీయే. జగన్ రెడ్డి చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని ముస్లిం సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు.





ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. ముస్లిం నాయకులపై దాడులు పెరిగిపోయాయని, దౌర్జన్యాలు పెచ్చుమీరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింల మద్దతు తెలుగుదేశం పార్టీకే ఉంటుందని, సార్వత్రిక ఎన్నికల్లో ముస్లింల చేతుల్లోనే వైసీపీ ఓటమి ఖాయమవుతుందన్నారు. ఈ సమావేశంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రఫీ, ప్రధాన కార్యదర్శి మీర్జా బాబు, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూఖ్ షుబ్లీ, కరీముల్లా, రఫీ అహ్మద్, షబ్బీర్, అష్రేర్, షఫీ, మహబూబ్ బాషా, టీడీపీ నేతలు సయ్యద్ రఫీ, ఎస్.పి.సాహెబ్, హసన్ బాష పాల్గొన్నారు.

# ఫైళ్ల దగ్ధంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- ఈ ఘటనపై గవర్నర్‌కూ ఫిర్యాదు
- దొరికి పోతాననే భయంతోనే రఘురామిరెడ్డి ఫైల్స్ తగలబెట్టించాడు
- అసోంకు వెళ్తాడని తెలిసిన తర్వాతే ఫైల్స్ దగ్ధం
- రఘురామిరెడ్డి వ్యవహారశైలీలో లోపించిన పారదర్శకత
- ఫైళ్లు దగ్ధం చేస్తున్న విషయం కేసు విచారణాధికారికైనా తెలుసా?
- డీజీపీ సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలి
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య డిమాండ్

అమరావతి, చైతన్యరథం: సిట్ కార్యాలయంలో కీలకమైన ఫైళ్లు దగ్ధం చేసిన ఘటనపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని గవర్నర్‌ను కోరుతామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. ఈ ఘటనపై గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నామని, ఆయన అపాయింట్‌మెంట్ ఇచ్చిన వెంటనే టీడీపీ ప్రతినిధి బృందం కలిసి ఫైళ్ల దగ్ధంపై తమకున్న అనుమానాలను వెల్లడిస్తామని చెప్పారు. ఫైళ్ల దగ్ధం ఘటనలో సిట్ అధిపతి కొల్లి రఘురామిరెడ్డి వ్యవహరించిన తీరులో పారదర్శకత కొరవడిందని విమర్శించారు. ఈఘటనపై వెనువెంటనే డీజీపీ సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### దొరికి పోతాననే భయంతోనే ఫైల్స్ తగలబెట్టించాడు.

సిట్ కార్యాలయంలో హెరిటేజ్ డాక్యుమెంట్స్‌తో పాటు ఇతర కీలక పత్రాల దగ్ధం ఘటనలో సిట్ చీఫ్ రఘురామిరెడ్డి చెప్తున్న కారణాలు పొంతన లేకుండా ఉన్నాయని వర్ల రామయ్య అన్నారు. జిరాక్స్ మిషన్‌లో కాగితాలు ఇరుక్కుపోయిన, ఇంకు అయిపోవడంతో ఫేడ్ అయిన కాగితాలనే తగులబెట్టామని ఆయన చెప్పడం సిగ్గుచేటన్నారు. గుట్టల కొద్ది ఫైల్స్‌ను తగలబెట్టారని బయటకు వచ్చిన విజువల్స్‌ను చూస్తే అర్థమౌతోందన్నారు. చంద్రబాబు, లోకేష్‌లకు నోటీసులు ఇచ్చి నెలల కాలం గడిచిపోయిన దాకా చిరిగిపోయిన కాగితాలను అట్టిపెట్టుకుంటారా అని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్‌లను తప్పుడు కేసుల్లో ఇరికేంచేందుకు తాను తప్పుడు పత్రాలను సృష్టించారని, నిబంధనలకు విరుద్ధంగా పత్రాలను సేకరించారని, జూన్ 4వ తేదీ తర్వాత టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ డాక్యుమెంట్లను ఆధారంగా చేసుకొని తనపైన కేసులు మోపి అరెస్ట్ చేస్తారనే భయంతోనే వాటిని



రఘురామిరెడ్డి తగులబెట్టారని చెప్పారు. పైగా ఎన్నికల డ్యూటీ నిమిత్తం పరిశీలకుడిగా అసోం వెళ్లాలని చీఫ్ ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి ఫోన్ వచ్చిన మరుసటి రోజే పత్రాలను తగలబెట్టించడంతో తమ అనుమానాలు ఇంకా బలపడ్డాయన్నారు.

### కనీసం విచారణాధికారికైనా తెలుసా?

కీలక కేసులకు సంబంధించిన ఫైళ్లు తగలబెట్టేటప్పుడు తనతోపాటు ఉన్న మిగిలిన అధికారులకూ తెలియాల్సిన అవసరం లేదా అని రామయ్య ప్రశ్నించారు. తమకు తెలిసిన సమాచారం మేరకు ఫైళ్లు తగలబెట్టడం రఘురామిరెడ్డికి, అతని అటెండర్‌కు తప్ప మిగిలిన ఎవ్వరికీ తెలియదని చెప్పారు. కనీసం ఆ కేసులను విచారిస్తున్న విచారణాధికారికైనా ఫైళ్లు తగులబెట్టే విషయం తెలుసా అని ప్రశ్నించారు. అందుకే ఈ ఘటనపై డీజీపీ సమగ్ర విచారణ జరిపి నివేదిక ఎన్నికలకమిషన్‌కు అందించాలని తాము డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఈ ఘటనపై డీజీపీ మౌనంగా ఎందుకున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ శాఖల్లో ఏ ఫైల్ కూడా ధ్వంసం చేయడానికి వీల్లేదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలను జారీ చేయాలని తాము ఎన్నికల ప్రధాన అధికారిని కోరినట్లు చెప్పారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయడానికి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరామని, ఆయన్ను కలిసి ఫైళ్ల దగ్ధంపై సిట్టింగ్ జడ్జీతో సమగ్ర విచారణ జరిపించాలని కోరతామన్నారు.

### తెలంగాణ ఘటనలతో సారూప్యత

తెలంగాణలోనూ అధికార మార్పిడి సమయంలో కొన్ని శాఖల్లో ఫైళ్లు కనపడకుండా పోయాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి మూసీ కాల్వలో పడేశారని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలోనూ అదే విధంగా జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

తెలంగాణలో నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా వ్యవహరించిన అధికారు లందరూ జైళ్లకు వెళ్లారని, కొంతమంది అధికారులైతే రాష్ట్రం విడిచిపెట్టి పారిపోయారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనూ పోలీసు అధికారులు ఇప్పటికైనా పంథా మార్చుకొని చట్టబద్ధంగా నడుచుకోవాలని హితవు చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతున్న అధికారులు ఇప్పటి నుండి ఆపని ఆపేశామని ఇక ఆ తప్పుడు పనులు చేయబోమని ప్రకటించాలని రామయ్య కోరారు.

---

## నంద్యాల టీడీపీ అభ్యర్థి ఫరూక్‌కు రోడ్డు ప్రమాదంలో గాయాలు

నంద్యాల: నంద్యాల టీడీపీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఫరూక్ నంద్యాల నుంచి కర్నూలు వెళుతుండగా... పాణ్యం మండలంలో తమ్మరాజుపల్లె వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. రోడ్డుకు అడ్డంగా వచ్చిన పశువులను ఫరూక్ కారు ఢీకొట్టింది. కారులో ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో ఫరూక్ స్వల్పగాయాలతో బయటపడ్డారు. కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది.

## చరిత్ర సృష్టించిన సెన్సెక్స్.. 75 వేల మార్క్‌ను తాకిన వైనం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభాల జోరు కొనసాగుతోంది. మంగళవారం సెన్సెక్స్ సరికొత్త చరిత్రను సృష్టించింది. చరిత్రలో తొలిసారి సెన్సెక్స్ 75 వేల మార్క్ ను తాకింది. ఉదయం సరికొత్త గరిష్ఠాల వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ఐటీ, రియాల్టీ రంగాల షేర్లలో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సెన్సెక్స్ సరికొత్త శిఖరాలను చేరుకుంది. 75,125 పాయింట్లను టచ్ చేసింది. మార్చి 6న 74 వేల మార్క్ ను తాకిన సెన్సెక్స్... కేవలం 24 సెషన్లలోనే 75 వేల మార్క్ ను తాకింది. 24 సెషన్లలోనే వెయ్యి పాయింట్లు పెరిగింది.

## ఏపీ సీఎస్‌పై చర్యలు తీసుకోవాలి

- ఈసీ ఆదేశాలను పక్కదారి పట్టించారు
- ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఎన్డీఏ నేతల ఫిర్యాదు
- సీఎస్ వైఖరితో 33 మంది మరణించారని వెల్లడి

న్యూఢిల్లీ: ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్ రెడ్డిపై టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు మంగళవారం జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్ సీ)కి ఫిర్యాదు చేశారు. టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ నేతృత్వంలోని బృందం మంగళవారం జాతీయ మానవహక్కుల కమిషన్ చైర్మన్ అరుణ్‌కుమార్ మిశ్రాను కలిసి పింఛన్ల వ్యవహారంలో సీఎస్ వ్యవహార శైలిపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని కోరింది. అనంతరం కనకమేడల విలేకరులతో మాట్లాడుతూ పింఛన్‌దారుల శవాలను అడ్డుపెట్టుకొని.. రాజకీయం చేసి వైసీపీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని, అందుకే అందుకే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. పింఛన్‌దారులందరినీ సచివాలయాల వద్దకు పిలిపించి.. ఎలాంటి వసతి, సదుపాయాలు లేకుండా ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. మండుటెండల్లో ఎలాంటి సదుపాయాలు చేయకపోవడంతో 33 మంది వృద్ధులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ తాము ప్రభుత్వ హత్యలుగానే భావిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, రాజకీయ ప్రయోజనాల కారణంగానే పింఛన్‌దారులు చనిపోయారన్నారు. పంచాయతీ సెక్రటరీలు నేరుగా పింఛన్‌దారుల ఇంటికి వెళ్లి పింఛన్లు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘం చెప్పిందన్నారు. వాలంటీర్లను పక్కనబెట్టి ప్రత్యామ్నాయ మార్గాల్లో పింఛన్ల పంపిణీకి ఈసీ ఆదేశాలు ఇచ్చిందని, కానీ ఆ ఆదేశాలను సీఎస్ పక్కదారి పట్టించారని కూటమి నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. సీఎస్ వైఖరితో 33 మంది మరణించారన్నారు. కదల్లేక మంచాల్లో ఉన్నవారిని సైతం సచివాలయాలకు రప్పించారన్నారు. వైసీపీకి అనుకూలంగా సీఎస్ వ్యవహరిస్తున్నారన్నారు. ఇంటివద్దే పింఛన్లు అందించేలా సీఎస్‌ను ఆదేశించాలని... గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు అందేలా చూడాలని కూటమి నేతలు మానవ హక్కుల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. వైసీపీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్న సీఎస్ పై చర్యలు తీసుకోవాలని



కోరారు. పింఛన్ల నిధులు సమకూర్చడంలో విఫలమైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

---

# అల్లూరి జిల్లాలో దారుణ పరిస్థితుల్లో గిరిజనులు

- వైద్యసేవలపై జగన్‌రెడ్డి తీవ్ర నిర్లక్ష్యం
- వైద్యం అందక వైకాపా గిరిజన నేత మృతి, నడిరోడ్డుపై గర్భిణి ప్రసవం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్ విమర్శ

అమరావతి(చైతన్యరథం): మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోను 24 గంటలు వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామని పదే పదే చెప్పే జగన్‌రెడ్డి మాటలు బూటకమ ని, వైసీపీ పాలనలో గిరిజన ప్రాంతాలు వైద్యపరంగా ఎంత నిర్లక్ష్యానికి గురయ్యాయో చెప్పేందుకు సోమవారం అల్లూరి జిల్లాలో జరిగిన రెండు ఘటనలే నిదర్శన మని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వర ప్రసాద్ ధ్వజమెత్తారు. అల్లూరి జిల్లా, గూడెం కొత్తవీధి మండలం, మొండిగెడ్డ గ్రామంలో సకాలంలో వైద్యం అందక వైసీపీ ఉప సర్పంచ్ సత్యనారాయణ గుండె పోటుతో మృతి చెందడం.. అదే జిల్లా అనంతగిరి మండలం,పెదకోట గ్రామంలో కిల్లో వసంత అనే నిండు గర్భిణి నడిరోడ్డు పై ప్రసవించడం గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలపై జగన్‌రెడ్డి నిర్లక్ష్య ధోరణికి నిదర్శ నమన్నారు. అల్లూరి జిల్లాలో చోటు చేసు కున్న రెండు ఘటనల్లో బాధిత కుటుంబ సభ్యులు 108 అంబులెన్సుకు ఫోన్ చేసి నా ఉపయోగం లేకపోయిందని మండళ వారం ఒక ప్రకటనలో వరప్రసాద్ విమ ర్శించారు. వైకాపా గిరిజన నేతలు ఈ ఘటనలతోనైనా మేల్కొని ఆ పార్టీని వీడి బయటకు రావాలన్నారు. జగన్‌రెడ్డి పాలన లో గిరిజనులకు గుండెపోటు వచ్చినా, మహిళలకు ప్రసవ వేదనలు వచ్చినా నడి రోడ్డుపై తనువు చాలించడమో, అవస్థలు పడటమో తప్ప మరో దిక్కు ఉండదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సహాయం అందించేం దుకు 1200 మంది హెల్త్ అసిస్టెంట్‌లను నియమిస్తే.. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి న వెంటనే వారిని నిర్దాక్షిణ్యంగా తొలగిం



చారన్నారు. గర్భిణీ స్త్రీలు, పురిటి బిడ్డలు ఎటువంటి అవస్థలు పడరాదనే ఉద్దేశంతో టీడీపీ ప్రభుత్వం తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్‌లు తీసుకొస్తే వాటిని జగన్‌రెడ్డి రద్దు చేసార న్నారు. జగన్‌రెడ్డికి గిరిజనుల ప్రాణాలంటే లెక్క లేదు. ఇటీవల గుంటూరులో డయేరి యాతో గిరిజన మహిళ పద్మ చనిపోయి వందలాది మంది గిరిజనులు ఆసుపత్రుల పాలైతే వారిని కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. వైకాపా ప్రభుత్వంలో గిరిజనుల ఆరోగ్యానికి భరోసా లేదు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు మృతిచెందిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మన్యంలో ఇటీవల వివిధ కార ణాలతో 5 మంది గిరిజన విద్యార్థులు మృత్యువాత పడ్డారు. విశాఖపట్నంలో గిరి జన బాలిక అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చేరితే సరైన వైద్యం అందించ లేదు. చనిపోయిన శవాన్ని తీసుకుపోవడా నికి అంబులెన్సు కూడా ఏర్పాటు చేయకపోతే బిడ్డ శవాన్ని ఆ తండ్రి సైకిల్‌పై తీసుకెళ్లాల్సి వచ్చింది. గిరిజనులకు మెరుగైన ఆరోగ్యం, వారి ప్రాణాలకు భరోసా, గిరిజన ప్రాంతాలకు మంచి మౌలిక సదుపాయాల కల్పన జరగాలంటే తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలి. గిరిజనుల ప్రాణాలను, వారి ఆరోగ్యాలను గాలిలో దీపం చేసిన జగన్ రెడ్డి ఓడించాలని గిరిజనులకు వరప్రసాద్ పిలుపునిచ్చారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### సిట్.. సీక్రెట్!?

అధికారం చేజారుతుందని భయపడేవాళ్లు.. విశ్వసనీయత ముసుగులో సాగించే విన్యాసాలు బహిరంగపడతాయని బెదిరేవాళ్లు.. నిస్పృహతో చేసే మొదట్టమొదటి పని -వికృత చేష్టల ప్రదర్శన. ప్రజల పక్షాన నిలబడిన విపక్షంపై.. పాలకపక్షం సాగించే దాష్టీకాలు అందుకు అద్దం పడతాయి. ఆంధ్ర రాష్ట్రంలో ఐదేళ్లుగా సాగుతున్నదిదే. జగన్‌రెడ్డి పాలనలో రాజకీయం -ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంగా రూపాంతరం చెందిందంటూ విపక్షం తన గొంతును బలంగా వినిపిస్తున్నదీ ఇందుకే. ఇప్పటికే ప్రత్యర్థులపై దాడులు, దొంగ కేసులు, బెదిరింపులతో జన సామాన్యాన్ని నిశ్చేష్టపర్చింది పాలకపక్షం. మళ్లీ విపక్ష సభ్యులపై వికృత చేష్టలకు పాల్పడుతుందంటే.. అధికారం చేజారనుందన్న భయమే! ప్రభుత్వ వ్యవస్థలను తన చెప్పుచేతల్లో పెట్టుకున్న నియంత పాలకుడే -ప్రత్యేక దర్యాప్తు సంస్థ కార్యాలయం వద్ద పత్రాల దహన దుష్టాంతాన్నీ మోయక తప్పదు! నిప్పులేనిదే పొగరాదంటారు. రాష్ట్రాన్నేలుతున్నది రివర్స్ పాలకుడు కనుక -నానుడీ రివర్సై నిజాన్ని బహిర్గతం చేసింది. సిట్ కార్యాలయంలో ఎగదన్నిన పొగ కింద -పాలకపక్షం దాచాలనుకున్న నిప్పు బహిర్గతమైంది. తాడేపల్లి సిట్ కార్యాలయ ప్రాంగణంలో -వేసవికాలం మిట్ట మధ్యాహ్నం సిబ్బంది చలిమంట కాచుకుంటూ దొరికిపోయారు. మంట రాజేయడానికి సిబ్బంది తగులబెట్టిన దస్త్రాల దొంతర -విపక్ష నేతకు చెందిన హెరిటేజ్ సంస్థ కీలక పత్రాలు, కేసులు బనాయించేందుకు సిద్ధం చేసుకున్న ఫేక్ ఆధారాలూను. దస్త్రాలు తగులబెట్టడాన్ని స్థానికులు అడ్డుకుంటే.. సీఐడీ చీఫ్ రఘురామ్ రెడ్డి ఆదేశాల మేరకే పత్రాలు తగులబెట్టామన్నది సిబ్బంది చెప్పిన మాట. నిజాలకు నిప్పుపెట్టే దుర్మార్గాన్ని స్థానికులు వీడియోలు తీస్తే -వాటిని వెనక్కివ్వకపోతే కేసుల్లో ఇరుక్కుంటారంటూ సీఐడీ విభాగం చెలరేగిపోవడం.. అనుమానాలకు ఊతమిచ్చే అంశం!

జగన్ ఆదేశాలతో చంద్రబాబు, ఆయన పరివారాన్ని ఇబ్బంది పెట్టేందుకు సిట్ అక్రమ కేసులను సిద్ధం చేసుకుంటుందంటూ అనుమానాల పొగ కమ్ముకోవడం తెలిసిందే. అప్పట్లో చంద్రబాబుకు వ్యతిరేకంగా వాంగ్మూలం కోసం సీఐడీ అనేకమందిపై ఒత్తిడి చేసిందనీ విపక్ష నేతలు చెప్తూనే వస్తున్నారు. అనుమతులు లేకుండా హెరిటేజ్‌కు సంబంధించిన పలు దస్త్రాలు అధికారుల చేతుల్లోకి ఎలా వచ్చాయంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సైతం గతంలో ప్రశ్నించడం గుర్తు చేసుకుంటే.. ఆ పొగకూ ఈ నిప్పుకూ బాదరాయణ సంబంధం ఉండక పోదన్నది రాజకీయ పక్షాల అనుమానం. తనపై మోపిన కేసులతో ఎలాంటి సంబంధంలేని అనేక పత్రాలు అధికారుల చేతుల్లోకి ఉండటం పసిగట్టిన యువనేత -తమపై కుట్ర రచన సాగుతోందని అనేక సందర్భాల్లో అనుమానాలు వ్యక్తం చేయడం ఇక్కడ ప్రస్తావనార్హమే.

నిప్పు.. పొగ.. ఓ కుట్ర! -ఈ ఉదంతం వెనుక వాస్తవాలను తడిమి చూడటానికి అసాధారణ ప్రజ్ఞ అవసరం లేదు. 'బాబాయి గొడ్డలివేటు రక్తపు మరకలను మాయం చేసినట్లు... చంద్రబాబు, లోకేష్‌లపై మోపబడిన తప్పుడు కేసుల ఫైళ్లను మాయం చేసేందుకు జగన్ కుట్ర పన్నాడన్న'ది విపక్షాల మాట. 'కూటమి అధికారంలోకి వస్తే చంద్రబాబు పరివారంపై బనాయించిన తప్పుడు కేసులకు సంబంధించి సృష్టించిన బూటకపు ఆధారాలపై విచారణ జరుగుతుందన్న భయంతోనే తగులబెట్టారన్నది విపక్ష వాదన. -జిరాక్స్ మిషన్‌లో చాలాకాలంగా ఇరుక్కుంటున్న చెత్త పేపర్లను తగులబెట్టామంటూ సీఐడీ ఇచ్చే డొల్ల సమాధానం విపక్షాల అభియోగాలను నిజం చేసేదే. అయితే -రివర్స్ పాలనను గత ఐదేళ్లుగా అనుభవిస్తున్న జన సామాన్యుడి ఆలోచనలు ఈ ఘట్టంలో మరో విధంగా వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఎన్నికల వాతావరణానికి తెరలేవక ముందువరకూ గెలుపుపై ధీమాతోవున్న వైసీపీ అధినేత -మరోసారి గద్దె నెక్కగానే విపక్ష నేతను బలమైన కేసుల్లో ఇరికించేందుకు సిద్ధం చేసుకున్న ముందస్తు ప్రణాళికా పత్రాలే తగులబెట్టిన దస్త్రాలు అని. రాష్ట్ర రాజకీయ వాతావరణం పూర్తిగా మారి, కూటమి గెలుపు ఖాయమన్న అంచనాల బలపడటంతో -కుట్ర ఆనవాళ్ల ధ్వంసానికి చేపట్టిన చర్యే దస్త్రాల దగ్ధం అని. ఏదేమైనా -రాష్ట్రం ఎన్నికలు ఎదుర్కోవాల్సిన తరుణంలో.. సిట్ ప్రాంగణంలో చోటు చేసుకున్న ఉదంతాన్ని చిన్నది చేసి చూడలేం. విపక్షాల అనుమానాలు, అభియోగాలను నివృత్తి చేసినపుడే -సర్కారు నిజాయితీ నిప్పుల్లో కడిగిన స్వచ్ఛత సాధించినట్టు! పొరుగు తెలుగు రాష్ట్రం తెలంగాణలోనూ గత ప్రభుత్వం గద్దెమీదుండగా -విపక్షాలను ఇరుకున పెట్టేందుకు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందన్న అభియోగాలు వచ్చాయి. గద్దెనెక్కిన కొత్త ప్రభుత్వం తీగ లాగడం మొదలయ్యాకే -అభియోగాలు వాస్తవాలుగా వినిపిస్తున్నాయి. రోజుకో మలుపు తిరుగుతూ, రోజుకో కొత్త విషయం బయటపడుతూ -తీవ్ర కుట్రకు సంబంధించిన వేళ్లు వెలుగుచూస్తున్నాయి. దస్త్రాల దగ్ధాన్ని పాలకపక్షం ఇప్పటికి చల్లార్చొచ్చు. కాని -కూటమి అధికారంలోకి వచ్చాక కేసు తెరుచుకోక మానదు. తన పని తాను చేయకుండా 'రెడ్ బుక్కు' ఆగదు!

## మాటకు మాట



**వైఎస్సార్సీపీపై వ్యతిరేకత ఉందని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి: వంగా గీత**



కామన్‌మేన్: గురివింద చందమంటే ఇదే తల్లీ..

**వ.గీ: జగన్ మళ్లీ సీఎం కావాలన్నదే ప్రజల కోరిక.**

కా.మే: ప్రచారం బిజీలో రాత్రంతా మేల్కొనివుంటే.. ఇలాంటి పగటి కలలే వస్తాయి. కంగారులేదులే.. బాబు మీ అందరికీ ఫుల్ రెస్ట్ ఇస్తాడు..

**వ.గీ: ఫ్యాన్ గాలి జోరుగా, హుషారుగా ఉంది.**

కా.మే: నాల్రోజులాగితే నీరసమే..

**వ.గీ: జగన్ రుణం తీర్చుకుంటామని ఓటర్లు చెబుతున్నారు.**

కా.మే: ఔను, నాకూ అదే చెప్పారు. ఎప్పుడెప్పుడు పోలింగ్ డేట్ వస్తుందా? అని కసిగా ఎదురుచూస్తున్నారు.

**వ.గీ: ఇంటికి పెన్షన్ పంపి మా పేదలికాన్ని గౌరవించారని వృద్ధులు చెబుతున్నారు.**

కా.మే: ఆత్మగౌరవం సంగతి దేవుడెరుగు.. ముందు బొందిలో ప్రాణాలే తీసేశారుగా. వాళ్లేం చెప్తున్నారో వినరాదూ..

**వ.గీ: మళ్లీ జగన్ రావాలని ప్రజల కోరిక.**

కా.మే: రాదు, రాలేదు. ఎప్పుడూ అబద్ధాలే చెప్తారుగా.. కనీసం ఈ నిజమన్నా నిజాయితీగా చెప్పెయ్ తల్లీ..

# ప్రజాస్వామ్యం కాదు.. ఖాకీస్వామ్యం!



**- మన్నవ సుబ్బారావు**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఐఏఎస్, ఐపీఎస్ లలో ఏమాత్రం మార్పు వచ్చినట్లు లేదు. వారు ఎన్నికల కమిషన్ పరిధిలో కాకుండా ఇప్పటికీ జగన్‌రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తూ యథేచ్ఛగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. ముఖ్యంగా ఐపీఎస్ లు వైపీఎస్ లుగా మారి ఖాకీబట్టలను వదిలేసి కరాళనృత్యం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాకుండా ఖాకీస్వామ్యాన్ని నడిపిస్తున్నారు. క్రోసూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని తగులబెట్టడం, తెలుగుదేశం ప్రచారరథాలపై దాడులుచేయడం వంటివన్నీ నిత్యకృత్యం అయ్యాయి. గన్నవరంలో పార్టీ కార్యాలయం తగులబెట్టినా చర్యలు లేవు.

వైసీపీకి ఓటమిభయం పట్టుకుంది. తెలుగుదేశం అధికారంలోకి వస్తుందనే భయంతో సిట్.. చంద్రబాబు, లోకేష్ లపై అక్రమ కేసులకు సంబంధించి కీలకపత్రాలను కాల్చేశారు. భయంతో, బాధ్యతారాహిత్యంతో రఘురామిరెడ్డి ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారు. ఈ కేసులన్నీ అక్రమమేనని వీటిని తగలబెట్టడం ద్వారా తేటతెల్లమవుతోంది. ఆధారాలను ధ్వంసం చేయడం, సాక్ష్యాలను తారుమారు చేయడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఫైబర్ గ్రిడ్, ఎసైన్డ్ భూములు సహా వివిధ కేసుల్లో జగన్ రెడ్డి ఆదేశాలతో చంద్రబాబు, లోకేష్ పై అడ్డగోలుగా కేసులు నమోదు చేశారు. చంద్రబాబు కుటుంబానికి చెందిన వ్యక్తిగత సమాచారాన్ని సేకరించారు. రాజకీయ కక్షసాధింపులతో ఆయనను 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించారు. సిట్ అధిపతి, ఐజీ కొల్లి రఘురామిరెడ్డి ఆదేశాలతో పత్రాలు కాల్చేశామని సిబ్బంది చెప్పడం రాష్ట్రంలో పరిస్థితులకు అద్దం పడుతోంది. ఫేక్ ఆధారాలు బయటకు వస్తాయనే ఈ విధంగా వ్యవహరించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా న్యాయస్థానం పరిధిలో ఉన్న కేసులకు సంబంధించిన కీలకపత్రాల్ని తగులబెట్టడంపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉంది. విపక్షాలను లక్ష్యంగా అడ్డగోలుగా వ్యవహరించిన సిట్ అధిపతి కొల్లి రఘురామిరెడ్డిని ఈసీ అసోంకు బదిలీ చేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఈసీ అతనిపై చర్యలు తీసుకోవాలి.

ఇండియన్ పీనల్ కోడ్ ను వైసిపి పీనల్ కోడ్ గా మార్చారు. రాజధాని ప్రాంతం అమరావతిలో రైతుల దీక్షకు మద్దతు తెలిపేందుకు బయలుదేరిన చంద్రబాబు కాన్వాయిపై వైసిపి నాయకులు రాళ్లు, చెప్పులతో దాడి చేస్తే.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉందంటూ అప్పటి డీజీపీ గౌతమ్ సవాంగ్ సమర్థించుకున్నారు. జోగి రమేష్ చంద్రబాబు ఇంటిపై రాడ్డులతో, కర్రలతో దాడికి దిగితే పోలీసులు అడ్డుకోలేదు. డీజీపీ ఆఫీసుకు కూతవేటు దూరంలోనే ఉన్న టీడీపీ కార్యాలయంపై వందలాది మంది వైసీపీ కార్యకర్తలు దాడి చేసి ఆఫీసు పగలగొడితే పోలీసులు పట్టించుకోలేదు.

### డీజీపీకి రాజును మించిన రాజభక్తి

ప్రైవేటు పంచాయితీలు చేస్తూ పోలీసులు అక్రమార్జనకు అలవాటుపడ్డారు. తమ మాట వినకపోతే తప్పుడు కేసులు నమోదు చేయడానికి కూడా వెనకాడటం లేదు. అవినీతిలో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ముందువరుసలో ఉంది. ప్రస్తుత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి రాజును మించి రాజభక్తి ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రంలో ఎంత పెద్ద సంఘటనలు జరిగినా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కాని, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి గాని, హోంమంత్రి గాని స్పందించిన దాఖలాలు లేవు. అన్నింటికి సకల శాఖ మంత్రి సజ్జలే సమాధానం చెబుతున్నారు. విధి నిర్వహణలో పోలీసుల అసమర్థత, చేతగానితనం కారణంగా నమోదైన కేసుల్లో కనీసం 50 శాతానికి కూడా శిక్షలు పడలేదు. నేర నియంత్రణలో అడుగడుగునా పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది.

ప్రతిపక్షాలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే ఫిర్యాదుచేసినప్పటికీ పోలీసులు పట్టించుకున్న పాపానపోలేదు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే మాత్రం అన్ని రకాల సెక్షన్లతో కేసులు పెట్టి వేధించారు. రాష్ట్రంలో కొందరు పోలీసు ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరు ఏపీ పోలీసు వ్యవస్థకే మాయని మచ్చగా మిగిలిపోనుంది. వైసీపీ నాయకులు చేసిన అరాచకం, విధ్వంసం చూస్తుంటే రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఒకటి ఉన్నదా? పోలీసులు అనేవారు ఉన్నారా అన్న అనుమానం ఎవరికైనా కలుగుతుంది.

### వైసీపీకి మేలు చేయాలని సీఎస్ ఆరాటం

ఇటీవల ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యంతో పాటు అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న పలువురు జిల్లా ఎస్పీలు, కలెక్టర్లపై ఈసీ బదిలీ వేటు వేసింది. మొత్తం ఆరుగురు ఐపీఎస్‌లు, ముగ్గురు ఐఏఎస్ అధికారులను ఎన్నికల సంఘం బదిలీ చేసింది. అటు ప్రధాని సభలో భద్రతా వైఫల్యాలకు సంబంధించి కూడా వేటు వేస్తూ ఆదేశాలిచ్చింది. బదిలీ వేటు వేసిన ఎస్పీల స్థానంలో కొత్తవారిని నియమించే క్రమంలో కూడా ఏకపక్షంగా వ్యవహరించారు. ఎన్నికల్లో వైకాపాకు మేలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆరాటపడుతునట్లు ఉంది. మళ్లీ అధికార పార్టీతో అంటకాగి తెలుగుదేశం పార్టీ నాయకులను అనేక రూపాల్లో ఇబ్బందులకు గురిచేసిన అధికారులను గుర్తించి వారినే నియమించారు. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని ఎలా ప్రశ్నిస్తారంటూ అధికారులు అడగడం చూస్తే వారి పక్షపాత ధరోణి వెల్లడవుతోంది. ఎన్నికల కమిషన్ వేటువేసిన వారికి సైతం ఎన్నికలకు సంబంధం లేని కీలకమైన బాధ్యతలు అప్పగించారు. జగన్ రెడ్డి మెప్పు, ఆయాచిత లబ్ధి, అర్హతలకు మించి ప్రమోషన్లు ఆశించి గులాంగిరి చేస్తున్నారు.

గత ఐదేళ్లుగా పాలకపక్షం అనైతికంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోంది. పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరుపై హైకోర్టు, సుప్రీంకోర్టు, ఎలక్షన్ కమిషన్ సైతం తీవ్రంగా మందలించినప్పటికీ వారిలో మార్పు మాత్రం కనిపించడం లేదు. జనహితం కాంక్షించే వారిపై వివేకం, విచక్షణ లేకుండా అడ్డుకోవడం, అక్రమ కేసులు పెట్టి వారి గొంతునొక్కడం ప్రజాస్వామ్యం కాదు. ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. ప్రజల హక్కును, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉంది. ఇప్పటికైనా తీరు మార్చుకుని చట్టబద్ధంగా వ్యవహరించాలి. నిరంకుశ విధానాలకు స్వస్తి పలకాలి. నిర్బంధాలు శృతిమించితే ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది. అది శాంతిభద్రతలకు మరింత విఘాతం కలిగిస్తుంది.





చైతన్యరథం

# వచ్చేది మన ప్రభుత్వమే: వేమిరెడ్డి





- కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వేమిరెడ్డి
- నీరాజనాలు పలికిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు
- యువతకు ఉద్యోగాలు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

కందుకూరు చైతన్యరథం: వచ్చేది ఉమ్మడి ప్రభుత్వమేనని, మంచి రోజులు ముందున్నాయని నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి గుడ్లూరులోని కళ్యాణ మండపంలో మండల స్థాయి నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ముందుగా గ్రామంలో ప్రవేశించిన నేతలకు మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి హారతులు ఇచ్చారు. వలేటి మాలకొండయ్య, ప్రసాద్‌లు నేతలను గజమాలతో సత్కరించగా... స్థానికులు అక్కడి నుంచి వారిని ర్యాలీగా పార్టీ కార్యాలయానికి తీసుకువెళ్లారు. కమ్మ పాలెంలోని రామాలయం, పడ్డెపాలెంలోని అంకమ్మ తల్లి ఆలయాల్లో నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పెద్దలు వారిని సత్కరించారు.

### టీడీపీలోకి భారీ చేరికలు

స్థానిక టీడీపీ కార్యాలయం, తర్వాత గుండా శ్రీనివాసులు కళ్యాణ మండపాల్లో జరిగిన కార్యక్రమాలలో అధికార వైసీపీకి చెందిన పలువురు ముఖ్య నేతలు, కార్యకర్తలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో గుడ్లూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పారా జనార్ధన్, దప్పలంపాడు గ్రామానికి చెందిన కందుకూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెరుకూరి సూర్యనారాయణ, వలేటి నరసింహం.. గుండ్లపాలెం గ్రామానికి చెందిన చెవుటూరి రమేష్, చెంచయ్య, ఇంకా అమ్మవారిపాలెం వాసులు టిడిపిలో చేరారు. పువ్వాడి వేణు, రావూరి వేణు, మేకపోతుల రాఘవులు ఆధ్వర్యంలో గుడ్లూరులోని బిసి, ఎస్సి, ఎస్టి కాలనీ వాసులు, ఇంకా మండలంలోని పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో తరలివచ్చి అధికార పార్టీ కార్యకర్తలు పసుపు కండువాలు కప్పుకున్నారు.

ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఉగాది పర్వదినం రోజు మీ అందరితో ఇలా సమావేశం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎవరు అధైర్యపడవద్దని, వచ్చేది మన ప్రభుత్వమేనని అన్నారు. వైసీపీ అరాచకాలు ఆగాలంటే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 15వేల సచివాలయాలు ఉండగా 1.26 లక్షల మంది ఎంప్లాయిస్ పనిచేస్తున్నారని, వారందరితో పింఛన్లు పంపిణీ చేయిస్తే అసలు ఇబ్బందులే వచ్చేవి కాదన్నారు. కానీ వైసీపీ వికృత ఆలోచనలతో అనేకమంది వృద్ధులను, దివ్యాంగులను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. ఉమ్మడి ప్రభుత్వం వస్తే వృద్ధులకు, వితంతువులకు 4000 పెన్షన్ అందిస్తారని, వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారానే ఇంటింటికి పెన్షన్లు అందిస్తారన్నారు. నెల్లూరు ఎంపీగా తాను గెలిస్తే పరిశ్రమలు తీసుకువచ్చి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కందుకూరు ఎమ్మెల్యేగా నాగేశ్వరావుని, ఎంపీగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పువ్వాడి శ్రీనివాసులు, స్థానిక నాయకులు పువ్వాడి వేణు, రావూరి వేణు, మేకపోతుల రాఘవులు, దామా వెంకటేశ్వర్లు, చెన్నారెడ్డి మహేష్, పార్టీ నాయకులు మద్దసాని కృష్ణ, పొట్లేళ్ల మురళి, చిత్తారి మల్లికార్జున, పువ్వాడి శ్రీనివాసులు, తాటిపర్తి రామకృష్ణ, ఉమ్మనేని సుబ్బారావు, ఏసుదాసు, ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, జొన్నలగడ్డ రమణమ్మ, సింగమనేని పద్మ, అల్లం సుమతి తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో జోరుగా ఎన్నికల ప్రచారం



రాయచోటి చైతన్యరథం: రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జోరుగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలను ఇప్పటికే ఒక మారు కలయ తిరిగారు. మండలాల్లోని పలు గ్రామాల్లో ఇప్పటికే ప్రచారం పూర్తి చేశారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన కార్యకర్తలను, నాయకులను కలుపుకొని ఇంటింటి ప్రచారంతో హోరెత్తిస్తున్నారు పాత, యువతరం నాయకులను కలుపుకొని యువకులను వెంటబెట్టుకొని ప్రచారం సాగిస్తున్నారు. ఏ పల్లెకు వెళ్లిన మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి ఒకపక్క ప్రచారం సాగిస్తుండగా మరో ప్రక్క రాముడి సోదరులు లక్ష్మీ నాద రెడ్డి రాహుల్ రెడ్డిలు ప్రచారం చేస్తున్నారు. వీరితోపాటు రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత రెడ్డి కుమారుడు సైతం పల్లెల్లో ప్రచారం సాగిస్తున్నారు. చిన్నమండ మండలంలో రాంప్రసాద్ రెడ్డి తల్లి ప్రచారం చేశారు. నియోజకవర్గంలోని సంభేపల్లె, చిన్నమండెం, గాలివీడు, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాల్లో బీసీ చైతన్య సదస్సులను సైతం రాంప్రసాద్ రెడ్డి నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ఒకపక్క వివరిస్తూ మరోపక్క రాయచోటి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే చేపట్టబోయే అభివృద్ధి పనులను విపులంగా ప్రజలకు వివరిస్తున్నారు. మంగళవారం సంబేపల్లి మండలం, కట్టుగుత్త పల్లె గ్రామంలో మండిపల్లి కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం ప్రారంభం చేయనున్నారు ... కావున మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరు. చిన్నమండెం టౌన్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి సర్వాని రహంతుల్లా ఖాన్, ఖాదర్ ఖాన్ వారి అనుచరులు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారికి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఆయన నివాసంలో ఇచ్చిన తేనేటి విందులో పాల్గొని మైనార్టీ నేతలు ఇచ్చిన అతిథ్యాన్ని స్వీకరించారు.సంబేపల్లి మండలం, కట్టుగుత్త పల్లె గ్రామంలో మండిపల్లి కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం ప్రారంభం చేశారు.మండలం లోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# ఆకలి, పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు స్వప్నం: జీవీ ఆంజనేయులు

- వినుకొండలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న జీవీ దంపతులు, మక్కెన



ఆకలి, పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు స్వప్నమన్నారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు. ఆ దిశగానే అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి బాధలు తీర్చుతూ, సూపర్‌సిక్స్ పథకాల ద్వారా అన్నివర్గాలను సాధికారిత వైపు నడిపించాలనే తమ అధినేత లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా పేదలకు మూడు పూటల ఆకలి తీర్చిన అన్నక్యాంటీన్లు మళ్లీ రావాలన్నా, ఆగిపోయిన నవ్యాంధ్ర అభివృద్ధి రథం తిరిగి పట్టాలెక్కాలన్న ఆయనే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలందరు ఎదురు చూస్తున్నారని తెలిపారు జీవీ. మంగళవారం వినుకొండ తెదేపా కార్యాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు జీవీ ఆంజనేయులు దంపతులు, మక్కెన మల్లికార్జునరావుకు వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. గత ఎన్నికలకు ముందు పేదలకు పింఛను పెంచింది చంద్రబాబే అని, ఇప్పుడు మళ్లీ పెంచబోతున్నది కూడా చంద్రబాబే అని స్పష్టం చేశారు.

# స్కిల్ సెంటర్‌ని చికెన్ పకోడి సెంటర్‌గా మార్చిన ఘనత వైసీపీదే

- మండిపడ్డ మాజీ మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు చైతన్యరథం: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని.. చికెన్ పకోడి సెంటర్‌గా మార్చిన ఘనత ఒక్క వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ మంత్రి, టీడీపీ నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ మండిపడ్డారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నెల్లూరు 42 డివిజన్..ఖుద్దుస్ నగర్ ఆర్చ్ పక్కన.. మినీ ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా నారాయణకి డివిజన్ ప్రజలు, తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి.. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకి వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్‌కి వేసి.. టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.

అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. 2019లో జరిగిన రొట్టెల పండుగకి సుమారు 20 లక్షల మందికి పైగా భక్తులు వచ్చారని, ఆ సమయంలోనే ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడుని రొట్టెల పండుగకు రావడం జరిగిందని, ఆయన అప్పటికప్పుడే దర్గా అభివృద్ధికి మరో రూ.20 కోట్లను మంజూరు చేశారని అన్నారు. చంద్రబాబు ముస్లిం నిరుపేదలందరూ వివాహాలు, శుభకార్యాలు చేసుకునేందుకు షాదీమంజిల్ కానీ.. ఫంక్షన్ హాల్ కావాలని...అబ్దుల్ అజీజ్ అడగడం జరిగిందన్నారు. అప్పటికప్పుడే రూ.8 కోట్ల రూపాయలు మంజూరు చేసి.. షాదీ మంజిల్‌కి శ్రీకారం చుట్టామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే షాదీ మంజిల్ ఎంతో అద్భుతంగా నిర్మించారని.. దానిని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. అయితే.. పలువురు ముస్లిం సోదరులు.. సార్ షాదీమంజిల్‌లో పెళ్లి చేసుకోవాలంటే సుమారు రూ. 60వేల నుంచి 70వేల వరకు ఖర్చువుతుందని.. మేము అంత పెట్టుకోలేమని నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఖచ్చితంగా నేను అధికారంలోకి రాగానే.. మీ సమస్యను పరిష్కరిస్తానని ముస్లిం సోదరులకి నారాయణ హామీ ఇచ్చారు. నెల్లూరు నగరాన్ని భారతదేశంలోనే నెం.1 స్మార్ట్ సిటీగా చేసి చూపిస్తామని అలాగే.. నిరుపేదలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజలందరూ ఆలోచించి.. మీ అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి.. మా ఇద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని అభ్యర్థించారు.

# కావలిలో వైసీపీ నుండి భారీగా చేరికలు..!

- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన కావ్య..!



కావలి చైతన్యరథం : కావలి పట్టణం 36వ వార్డు నుండి పలువురు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. వైసీపీ బూత్ కన్వీనర్ తాతా వెంకటేశ్వర్లు తో పాటు నలుగురు వాలంటీర్లు, వైసీపీ నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.. మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తాతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తాతా బాలకృష్ణ, తాతా చందు, తాతా ప్రవీణ్, చంద్రు ఆనంద్ బాబు, తాటిబోయిన పెంచలయ్య, తాటిబోయిన అజయ్, చంద్రు మౌనిక, తదితరులు టీడీపీ లో చేరారు. వీరికి కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోకల వినోద్ పాల్గొన్నారు.

# పింఛన్లు, సంక్షేమం జగన్‌కు ముందూ ఉన్నాయి, తర్వాతా ఉంటాయి

– మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట (చైతన్యరథం):** పింఛన్లు, సంక్షేమం జగన్ ముఖ్యమంత్రి కాక ముందూ ఉన్నాయి, తర్వాతా ఉంటాయని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఈ నిజాన్ని దాచి కొంతకాలంగా ఏదో వైసీపీ ఓడిపోతే పింఛన్లు రావని, సంక్షేమం ఆగిపోతుందని వైసీపీ నేతలు, జగన్, వాళ్ల బ్లూ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించి, భయపెట్టి ఓట్లు దండుకోవాలనే కుట్ర వారి చర్యల్లో కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం చిలకలూరిపేట 18వ వార్డులో ఎన్నికల శంఖారావం, సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. వృద్ధులు, మహిళలు, యువతను పలకరిస్తూ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పలు చోట్ల వృద్ధుల ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రత్తిపాటితో ఫొటోలు దిగడానికి యువత ఆసక్తి చూపారు. స్థానిక నాయకులతో కలిసి ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం కుటుంబ సాధికార సారథులు, తెలుగుదేశం,



జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఎవరూ కూడా వైకాపా, జగన్ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, రానున్న ప్రజా ప్రభుత్వంలో చంద్రన్న ముఖ్యమంత్రిగా ఇంతకు మించిన పింఛన్లు, ఇంతకు మించిన సంక్షేమాన్ని అందుకుంటారని భరోసానిచ్చారు.

## డూండీపై దాడిని ఖండించిన గద్దె

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ఆర్యవైశ్య సంఘం సమావేశంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేష్‌పై జరిగిన దాడి సంఘటనను విజయవాడ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తీవ్రంగా ఖండించారు. విజయవాడలోని డూండి రాకేష్ నివాసానికి చేరుకొని ఆయనను ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు పరామర్శించారు. గద్దె మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేష్ పై వైకాపా నాయకుల ప్రోద్బలంతోనే పోలీసులు దాడి చేశారని, రాకేష్‌పై దాడి ఆర్యవైశ్యులపై జరిగిన దాడిగా పరిగణించాలన్నారు. అధికారులు వైకాపా భజన మానుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. శాంతికాముకులైన ఆర్యవైశ్యులను రాజకీయులకు బలి చేయడానికి సిద్ధపడుతున్న వ్యక్తి వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆయన ఆరోపించారు.



## కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలోకి వలసలు



**నెల్లూరు (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ అసెంబ్లీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండే కాకుండా ఇతర పార్టీలకు చెందిన వారు, తటస్థులు పెద్ద సంఖ్యలో టీడీపీకి మద్దతు తెలియజేశారు. తాజాగా మంగళవారం 26వ డివిజన్‌కు చెందిన కాలేషా, చెరువుపల్లి వెంకట కృష్ణారెడ్డి తదితరులు కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ శ్రీధర్ రెడ్డి పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూడిద పురుషోత్తం యాదవ్, మల్లిబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కృష్ణారెడ్డి, జావీద్, గీతా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వమే గిరిజనులకు శాపం

- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. ధారు నాయక్



**గుంటూరు (చైతన్యరథం):** ఎస్సి, ఎస్టీ,మైనారిటీ మరియు బడుగు , బలహీనవర్గాల అభివృద్ధి నీ నిర్వీర్యం చేసి నయవంచన కు గురిచేసిన జగన్ రెడ్డి రావడమే గిరిజనులకు శాపమని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. ధారు నాయక్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వం హయాంలో 500 మంది జనాభా కలిగిన గ్రామాలను ప్రత్యేక పంచాయితీల గా ఏర్పాటుచేసి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తే ఈ జగన్ రెడ్డి అధికార అందలం ఎక్కిన తర్వాత గిరిజన గ్రామాలకు పంచాయితీ నిధులు కేటాయించకపోవటమే కాకుండా సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్లించిన ఘనత జగన్ రెడ్డి ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. గత ఎన్నికలలో 87% గిరిజనులు జగన్ రెడ్డి కి ఓట్లు వేసిన ప్రతీకార చర్యగా ఒక పక్క గిరిజనుల మీద అక్రమ కేసులు మరియు భౌతిక దాడులు మరోపక్క గిరిజన గ్రామాల్లో అభివృద్ధి శూన్యం. టీడీపీ ప్రభుత్వంలో గిరిజన యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. నైపుణ్యాభివృద్ధిలో 20వేల మంది శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి ఒక్కో పాఠశాలకు 12 కోట్లు కేటాయించి అభివృద్ధి చేస్తే. నేడు జగన్ రెడ్డి నాడు నేడు పేరుతో రంగులేస్తూ హడావుడి చేస్తున్నారు. ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజన యువత ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక వలసలు వెళ్తూ గంజాయి మరియు నాటు సారా వంటి చెడు అలవాట్లకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సూపర్ సిక్స్ పథకాలు లబ్ధి చేకూరుస్తాయి.వచ్చే ఎన్నికల్లో బడుగు ,బలహీనవర్గాల నమ్మక ద్రోహి జగన్ రెడ్డి కి అన్ని వర్గాల ప్రజలు ఓట్ అనే ఆయుధం తో తగిన గుణపాఠం చెప్తారు అని యం. ధారు నాయక్ టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు విమర్శించారు.

## ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షం

- రాష్ట్ర టీడీపీ నేత అళ్ళ వెంకట గోపాల కృష్ణారావు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఉగాది వేడుకలలో చంద్రబాబుకు అభయాంజనేయ స్వామి ఆశీస్సులు అందజేసిన "ఆళ్ళ"

**మంగళగిరి (చైతన్యరథం):** టిడిపి-బిజెపి-జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అని సీనియర్ టీడీపీ నేత,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో టిడిపి-బిజెపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావాలి అని టి.డి.పి అధినేత నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలి అని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి ఆలయంలో చంద్రబాబు నాయుడు గారి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈరోజు మంగళగిరి లోని టి.డి.పి కేంద్ర కార్యాలయంలో జరిగిన ఉగాది వేడుకలలో చంద్రబాబు నాయుడు ని ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కలిసి అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని,శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో పల్లెలు, పట్టణాలలో త్రాగునీటి కోసం ఇక్కట్లు తప్పట్లేదు అని పులిచింతలను ఎండబెడితే ప్రజల గొంతు తడిచేది ఎలా అని ప్రశ్నించారు. నీటి నిర్వహణ లోపం ప్రజల కు శాపంగా మారిందని విమర్శించారు. ప్రణాళిక లేని నీటి విడుదల ఉన్న నీటి వనరులను సద్వినియోగ పరచుకోక పోవటమే ఇలాంటి



దుస్థితికి కారణం అన్నారు. డెల్టా లోని రెండవ పంటకు నీరు ఇవ్వకుండా విరామం ప్రకటించారని ఆలస్యంగా నాట్లు వేసిన ఖరీఫ్ పంటలను కూడా ఎండ పెట్టారని, కనీసం ప్రజలకు త్రాగునీరు కూడా అందించలేకపోయారు అని, సొంత ప్రయోజనాలు తప్ప ప్రజా ప్రయోజనాలు పట్టని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. 2019 నుండి 2024 వరకు ఈ వైసీపీ విధ్వంసకర పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అని రాబోయే శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం,బిజెపి,జనసేన ఎన్ డి ఏ ఓటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అన్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధికి రాబోయే శాసనసభ ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడుని తిరిగి ముఖ్యమంత్రిని చేయాల్సిన చారిత్రాత్మక అవసరం ఈ రాష్ట్ర ప్రజలపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వెలగపూడి శంకర బాబు తదితరులు పాల్గొన్నారు.

## జనగళానికి ప్రతీకగా ప్రజాగళం హోరు

- జగన్ రెడ్డి పాలనలో దగాపడ్డ ప్రతి ఒక్కరినీ చైతన్యపరుస్తా
- పామర్రు గడ్డపై పసుపు జెండా ఎగరేసి తీరుతామని వర్ల కుమార్ రాజా సవాల్

**పామర్రు (చైతన్యరథం):** గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా 'ప్రజాగళం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా తెలిపారు. ఈ మేరకు జనంపూడిలో ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడు. దాడులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు తప్ప సాధించిన ప్రగతి ఏమీ లేదు. ధరల బాదుడు, పన్ను పోటు, ఛార్జీల మోతతో ప్రతి సామాన్యుడి కుటుంబంపై రూ.8 లక్షలకు పైగా భారం మోపాడు. బటన్ నొక్కుడు పేరుతో రూ.10 ఇచ్చి రూ.100 లాక్కుంటున్నాడు. బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని గాలికొదిలాడు. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, లిక్కర్ వ్యాపారాలతో ప్రజా సంపదను లూటీ చేశాడు. గంజాయి, డ్రగ్స్ తో రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటికే కల్తీ మద్యం తాగించి వేలాది మంది ప్రాణాలు తీశాడు. ఇలాంటి అరాచక శక్తిని రాష్ట్రంలో కొనసాగిస్తే.. ప్రజల జీవితాలకు భద్రత ఉంటుందా అని ప్రజల్ని ప్రశ్నించారు. 100కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. అన్న క్యాంటీన్లతో చంద్రబాబు పేదల కడుపు నింపితే.. జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లు నాశనం చేసి పేదల కడుపుకొట్టాడు. ఇలాంటి వ్యక్తి పేదల్ని ఉద్ధరిస్తున్నట్లు చెప్పుకోవడానికి సిగ్గుపడాలని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, మండల కార్యదర్శి ఈడే నాని, పోలవరపు సుబ్రహ్మణ్యేశ్వర రావు, గ్రామ కార్యదర్శి కాపవరపు పుల్లయ్య, బొప్పన భరత్, దోమతోటి యకబు , సంబారి వెంకటస్వామి, రుంజల శివ నాగేంద్ర, నగేష్, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, జనసేన , బీజేపీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశం బలంగా ఉన్నప్పుడే ప్రపంచం మన మాట వింటుంది : ప్రధాని మోదీ



**లఖ్‌నవూ:** ఎంతటి క్లిష్ట సమస్యనైనా పరిష్కరించగల శక్తి తనకుందంటూ భారత్ ప్రపంచానికి నిరూపిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని పీలీభీత్‌లో భాజపా మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రసంగించిన ఆయన... భారత్ గొప్పతనాన్ని మరోసారి చాటి చెప్పారు. "ప్రస్తుతం ప్రపంచమంతా అనేక కష్టాలను ఎదుర్కొంటోంది. సమస్య ఎంత క్లిష్టమైనా సరే... భారత్ తలచుకుంటే కచ్చితంగా పరిష్కరించగలదు. ప్రతీఒక్కరి ఓటు బలంతోనే అది సాధ్యమవుతుంది. భారత్ స్ఫూర్తి, శక్తితో అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు మనమంతా కృషి చేస్తున్నాం. అనుకుంటే సాధించలేనిదంటూ ఏదీ లేదని భారత్ ప్రపంచానికి నిరూపిస్తోంది. దేశం బలంగా ఉన్నప్పుడే ప్రపంచం దాని మాట వింటుంది" అని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ ప్రపంచ దేశాల నుంచి ఎన్నోసార్లు సాయం కోరిందని విమర్శించారు. కొవిడ్ మహమ్మారి సమయంలో ప్రపంచానికే ఔషధ సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందని సగర్వంగా చాటి చెప్పారు. "మన దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తిగా అవతరించినప్పుడు మీరు గర్వించారా లేదా? చంద్రయాన్ ద్వారా చంద్రునిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినప్పుడు గర్వించారా లేదా? జీ20 శిఖరాగ్ర సదస్సుకు సమర్థవంతంగా బాధ్యత వహించిన భారత్ తీరుపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి" అని వ్యాఖ్యానించారు.

భాజపా సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కల్యాణ్‌సింగ్‌పై ప్రధాని ప్రశంసలు కురిపించారు. 1892లో బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో సీఎంగా ఉన్న ఆయన రామమందిర నిర్మాణం కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. దేశంలోని ప్రతీ కుటుంబం అయోధ్య మందిరాన్ని నిర్మించేందుకు సహకరించిందని... కానీ, ఇండియా కూటమి మాత్రం వ్యతిరేకిస్తూనే ఉందని విమర్శించారు.

## భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు 'జెడ్' కేటగిరీ భద్రత



**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు 'జెడ్' కేటగిరి కింద వీఐపీ భద్రత కల్పించింది. దీంతో సాయుధ కమాండో దళాలు ఆయనకు పూర్తి రక్షణ కల్పించనున్నాయి. ఎన్నికల నేపథ్యంలో పొంచి ఉన్న ముప్పును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ముప్పు పొంచి ఉన్న దృష్ట్యా ఆయనకు పూర్తి రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి భద్రతా ఏజెన్సీలు ఇటీవల సిఫార్సు చేశాయి. దీనిని పరిశీలించిన హోంశాఖ తాజా నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన 40 నుంచి 45 మంది సిబ్బంది సీఈసీ రక్షణ విధుల్లో ఉండనున్నారు. 1984 బ్యాచ్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ కుమార్... 2020లో ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. మే 15, 2022న 25వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం 18వ లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో నిమగ్నమయ్యారు.

## పశ్చిమ బెంగాల్లో ఎన్నికల వాహనాలకు జీపీఎస్

### - ఎన్నికల సంఘం నిర్ణయం




**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటన లను అరికట్టడంలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ కోసం వాడే అన్ని వాహనాలకు జీపీఎస్ లొకేషన్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఓ అధికారి సోమవారం వెల్లడించారు. ఈ మేరకు సిబ్బందికి అవసరమైన సూచనలు చేసినట్లు తెలిపారు. "ఈవీఎం సహా ఇతర సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించే సమయంలో... ఎన్నికలు ముగిసిన తర్వాత వాటిని స్ట్రాంగ్‌రూమ్‌లకు తీసుకొచ్చే వరకు పర్యవేక్షించేందుకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఉపయోగించనున్నాం. తద్వారా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తాం" అని ఎన్నికల సంఘం అధికారి వెల్లడించారు. ఒకవేళ ఏమైనా అవకతవకలు గుర్తిస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. డ్రైవర్లు సహా పోలింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులను ప్రశ్నిస్తామని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు మొత్తం 7 దశల్లో జరగనున్నాయి.

## నా కుమారుడు ఓడిపోవాలి

### : కాంగ్రెస్ నేత ఏకే ఆంటోనీ






**తిరువనంతపురం:** కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీ కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళలోని పథనంతిట్ట లోక్‌సభ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్న తన కుమారుడు అనిల్ కె.ఆంటోని ఓటమిని కోరుకున్నారు. యూడీఎఫ్ అభ్యర్థి ఆంత్రో ఆంటోని విజయం సాధించాలన్నారు. ఈమేరకు మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు పోటీ చేస్తున్న పార్టీ ఓడిపోవాలని, అతడి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎక్కడా తన కుమారుడి పేరును మాత్రం నేరుగా అంటోనీ ప్రస్తావించలేదు. తన మతం కాంగ్రెస్ అని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెస్ నేతల కుమారులు భాజపాలో చేరడం తప్పని వ్యాఖ్యానించారు. తండ్రి వ్యాఖ్యలపై అనిల్ ఆంటోని స్పందించారు. ఏకే ఆంటోనిని చూస్తే తనకు జాలేస్తోందన్నారు. దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న గాంధీ కుటుంబం కోసం ఆయన మాట్లాడుతున్నారన్నారు. జూన్ 4న ప్రధాని మోదీ మరోసారి ప్రధాని కాబోతున్నారని జోస్యం చెప్పారు. మోదీ నేతృత్వంలోని భాజపా మాత్రమే దేశాన్ని ముందుకుతీసుకెళ్లగలదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కాలం చెల్లిన నాయకులతో నిండిపోయిందని విమర్శించారు. ఏప్రిల్ 26న రెండోవిడత పోలింగ్‌లో పతనంతిట్ట లోక్‌సభ స్థానానికి పోలింగ్ జరగనుంది.

## కేజ్రీవాల్ అరెస్ట్ సక్రమమేనన్న ఢిల్లీ హైకోర్ట్

### – సుప్రీంకోర్ట్‌కు వెళ్తామన్న ఆప్






**ఢిల్లీ:** మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు. ఈ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేజ్రీవాల్ అరెస్టుకు ఈడీ వద్ద తగిన ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. హవాలా ద్వారా డబ్బు తరలింపుపై ఈడీ ఆధారాలు చూపించిందని, గోవా ఎన్నికలకు డబ్బు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని న్యాయస్థానం పేర్కొంది. కేజ్రీవాల్ అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా కోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. "సీఎంకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయం ఉండదు. సీఎం అయినంత మాత్రాన ప్రత్యేక హక్కులేమీ ఉండవు. విచారణ ఎలా సాగాలో నిందితుడు చెప్పనవసరం లేదు. నిందితుడి వీలును బట్టి విచారణ జరపడం సాధ్యం కాదు" అని వ్యాఖ్యానించింది.

మద్యం విధానం కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొన్ని రోజుల పాటు ఈడీ తమ కస్టడీకి తీసుకొని విచారించగా... ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌లో భాగంగా ప్రస్తుతం ఆయన తిహార్ జైలులో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే తన అరెస్టును సవాల్ చేస్తూ మధ్యంతర ఉపశమనం కల్పించాలని కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై ఇటీవల విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తాజాగా తీర్పు వెల్లడించింది. ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్లు ఆప్ వెల్లడించింది. ఆప్‌ను అణిచివేసేందుకు మద్యం పాలసీ కేసు అనేది పెద్ద రాజకీయ కుట్ర అని ఆప్ నేత సౌరబ్ భరద్వాజ్ ఆరోపించారు. ఢిల్లీ హైకోర్టును తాము గౌరవిస్తామని... కాకపోతే ఈ తీర్పు తమకు ఆమోదయోగ్యంగా లేదన్నారు. అందువల్ల సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. తమ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌కు ఉపశమనం కలిగినట్లుగా కేజ్రీవాల్‌కు కూడా ఈ కేసులో ఉపశమనం లభిస్తుందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టుపై తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు.

## మహారాష్ట్ర ఇండియా కూటమిలో కుదిరిన సీట్ల సర్దుబాటు

### - అత్యధికంగా 21 స్థానాల్లో ఠాక్రే టీమ్ పోటీ



**ముంబయి:** సార్వత్రిక ఎన్నికల వేళ మహారాష్ట్రలో విపక్ష పార్టీలు ఓ అంగీకారానికి వచ్చాయి. దాంతో గత కొద్దికాలంగా లోక్‌సభ సీట్ల సర్దుబాటుపై జరుగుతోన్న చర్చలు ఓ కొలిక్కి వచ్చాయి. ఈ మేరకు మహా వికాస్ అఘాడీ భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, శరద్ పవార్ ఎన్‌సీపీ వర్గం, ఉద్ధవ్ ఠాక్రే శివసేన సంయుక్తంగా ప్రకటన చేశాయి. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలున్నాయి. వాటిలో ఉద్ధవ్ వర్గం అత్యధికంగా 21 చోట్ల పోటీ చేయనుంది. కాంగ్రెస్‌కు 17, శరద్‌పవార్ ఎన్‌సీపీకి 10 సీట్లు దక్కాయి. పవార్, ఠాక్రే, కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ నానా పటోలే ఈ సందర్భంగా మీడియాకు వెల్లడించారు. "ఒక్క సీటు కోసం పలువురు పోటీ పడుతుంటారు. అందులో తప్పులేదు. కానీ, గెలిచేవారికే ప్రాధాన్యం ఉంటుంది" అని ఉద్ధవ్ అన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో ఐదు దశల్లో ఏప్రిల్ 19 నుంచి మే 20 వరకు పోలింగ్ జరగనుంది. ఈ సీట్ల సర్దుబాటు వేళ కాంగ్రెస్, ఠాక్రే వర్గం మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. కిచిడీ కుంభకోణంలో శివసేన (యూబీటీ) నేత, లోక్‌సభ ఎన్నికల అభ్యర్థి అమోల్ కీర్తికర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు ఇచ్చింది. అమోల్‌కు టికెట్ ఇవ్వడాన్ని సంజయ్ నిరుపమ్ తప్పుపట్టారు. ఈ విమర్శల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సంజయ్‌పై ఆరేళ్లపాటు బహిష్కరణ వేటు వేసింది.



రాష్ట్ర ప్రగతి కోసం.. మన బిడ్డల భవిష్యత్ కోసం
పార్టీ మద్దతుదారుల నుండి
విరాళాలను కోరుతోంది తెలుగుదేశం

తెలుగుదేశం పార్టీ

రండి!

https://tdpforandhra.com/

వెబ్‌సైట్ ద్వారా టీడీపీకి
స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వండి

